
మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, చిత్రంలో కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత తదితరులు

# కాంగ్రెస్, బీజేపీకి క్యాడర్ లేదు..

- కంటోన్మెంట్‌లో గెలిచేది బీఆర్ఎస్సే
- కార్యకర్తలే మా బలం, బలగం
- నేడు కంటోన్మెంట్ బూత్ కమిటీ సమావేశం
- సన్నాహక సమావేశంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

కంటోన్మెంట్, నవంబర్ 15: కంటోన్మెంట్ ప్రజలంతా అభివృద్ధి, సంక్షేమ పథకాల బీఆర్ఎస్‌నే కోరుకుంటున్నారని కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న కుమార్తె, బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందితకు భారీ మెజార్టీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నేటి నుంచి మరింత ఉధృతంగా గులాబీ పార్టీ కార్యాచరణ ఉంటుందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలే తమ బలం, బలగం అని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలు బీఆర్ఎస్‌కు దరిదాపుల్లోనూ లేవని ఎద్దేవా చేశారు. బుధవారం కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కంటోన్మెంట్‌లోని బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందితతో కలిసి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. వార్డుల వారీగా బీఆర్ఎస్ శ్రేణులు చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికపై మంత్రి తలసాని కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా 25న సీఎం కేసీఆర్ బహిరంగ సభ, 21న మంత్రి కేటీఆర్ రోడ్ షోలను దిగ్విజయం చేయడానికి అవసరమైన ప్రణాళిక గురించి క్యాడర్‌కు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ క్లాసిక్ గార్డెన్స్‌లో గురువారం ఉదయం 9 గంటలకు బీఆర్ఎస్ బూత్ లెవల్ మీటింగ్ జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. క్యాడర్ అంతా ఉదయం 8 గంటలలోపే సమావేశానికి తరలిరావాలని సూచించారు. క్యాడర్ పెద్ద ఎత్తున తరలివచ్చి మంత్రి కేటీఆర్ రోడ్ షోతో పాటు, సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న కంటోన్మెంట్ ప్రజల గుండెల్లో ఉన్నారని మంత్రి తలసాని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ సహకారంతో కంటోన్మెంట్‌లోని ప్రతి వార్డులోనూ సాయన్న ఎన్నో కార్యక్రమాలను చేపట్టారని వెల్లడించారు. బీజేపీ, కాంగ్రెస్‌కు క్యాడర్ లేదని బీఆర్ఎస్‌కు మాత్రమే వాడవాడలా క్యాడర్ ఉన్నదని మంత్రి తలసాని స్పష్టం చేశారు. లాస్యనందితను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత బీఆర్ఎస్ కుటుంబసభ్యులందరిపైనా ఉందన్నారు. కంటోన్మెంట్‌లో నీళ్లిచ్చిన పార్టీ బీఆర్ఎస్ అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ఎంఎన్ శ్రీనివాస్, బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, దివంగత ఎమ్మెల్యే సాయన్న సతీమణి గీత, నాయకురాలు నివేదిత, బోర్డు మాజీ సభ్యులు అనితా ప్రభాకర్, నళిని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు మద్దతుగా ఉత్తర భారతీయులు

## మంత్రి కేటీఆర్

అబిడ్స్, నవంబర్ 15: దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమంతోనే ఉత్తర భారతీయులంతా బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నారని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాలుగా తమ ప్రభుత్వం ఉత్తరభారతీయులతో పాటు అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడినట్లు చెప్పారు. గోషామహల్ నియోజకవర్గం అభివృద్ధిని కాంక్షిస్తూ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థిగా నందకిశోర్ వ్యాస్‌ను ప్రకటించినట్లు తెలిపారు. గోషామహల్ నియోజకవర్గంలోని పలువురు వ్యాపారవేత్తలు, పలు సంఘాల నాయకులు మంత్రి కేటీఆర్‌ను కలిసి బీఆర్ఎస్‌కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ వ్యాపారస్తులకు రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు బేగంబజార్ ఒక ప్రధాన వాణిజ్య కేంద్రం అని ఆయన అన్నారు. వ్యాపారులకు తమ ప్రభుత్వం అండగా ఉండి వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించిందన్నారు. మార్వాడీ సమాజ్‌కు చెందిన బీఆర్ఎస్ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్‌ను గెలుపించేందుకు ప్రతి వ్యాపారస్తుడు, ప్రతి ఉత్తర భారతీయులతో పాటు ప్రజలంతా కృషి చేయాలన్నారు. వ్యాస్‌ను గెలిపిస్తే గోషామహల్ గ్రేటర్‌లోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతారని పేర్కొన్నారు. నగర బీఆర్ఎస్ ఇన్‌చార్జి దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రమంతటా అభివృద్ధి జరుగుతుంటే గోషామహల్ నియోజకవర్గంలో మాత్రం అభివృద్ధి నిలిచి పోయిందన్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్ అభివృద్ధిని విస్మరించారని ఆరోపించారు. బీఆర్ఎస్ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్‌ను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వ్యాపారులకు, ఉత్తర భారతీయులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించామన్నారు. గోషామహల్‌లో విజయం సాధించి నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.

### బీఆర్ఎస్‌కే మా మద్దతు

మంత్రి కేటీఆర్‌తో సమావేశమైన పలు సమాజ్‌ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, పలు అసోసియేషన్ల నాయకులు బీఆర్ఎస్‌కు తమ మద్దతును ప్రకటించారు. 25 సంవత్సరాలుగా నందకిశోర్ వ్యాస్ బిలాల్ తమకు అండగా నిలిచారన్నారు. వ్యాస్‌ను గెలిపించేందుకు ఉత్తరభారతీయులమంతా కృషి చేస్తామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఉత్తరభారతీయులమంతా ఈనెల 30న బీఆర్ఎస్‌కే ఓటు వేసి గెలిపిస్తామన్నారు.


సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో నగర బీఆర్ఎస్ ఇన్‌చార్జి దాసోజు శ్రవణ్, గోషామహల్ బీఆర్ఎస్ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్

## ఉత్తరాది ప్రజల ఆత్మీయ సమ్మేళనానికి రండి..
## మంత్రి కేటీఆర్‌కు ఆహ్వానం...




ఈ నెల 19న అమీర్‌పేట్‌లో బాలాజీ రాజస్థాన్ మండల్ తదితర సంస్థల ఆధ్వర్యంలో జరుగనున్న ఉత్తరాది వ్యాపారస్తులు, ప్రజల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనాలని కోరుతూ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గులాబ్‌సింగ్ రాజ్‌పురోహిత్ ఆధ్వర్యంలో ప్రతినిధులు బుధవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్‌ను కలిసి ఆహ్వానించారు. నియోజకవర్గం పరిధిలోని రాజస్థాన్, గుజరాత్, బెంగాలీ తదితర ప్రాతాల ఓటర్లంతా కలిసి తమకు తమ వ్యాపారాలకు హైదరాబాద్‌ను ఎంతో అనువైన ప్రాంతంగా తీర్చిదిద్దిన బీఆర్ఎస్‌కు మద్దతుగా, ప్రత్యేకించి సనత్‌నగర్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు తమ మద్దతు తెలిపేందుకు ఓటర్లు తరలి రానున్నారని గులాబ్‌సింగ్ రాజ్‌పురోహిత్ తెలిపారు. మంత్రి కేటీఆర్‌ను కలిసిన వారిలో రామ్ నివాస్ భన్సాల్, పీయూశ్‌గుప్తా, సంజయ్ పన్సారీ తదితరులు ఉన్నారు.

*- అమీర్‌పేట్, నవంబర్ 15*

## గ్రేటర్ బరిలో...

# 571 మంది అభ్యర్థులు

అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియలో కీలక ఘట్టం ముగిసింది. ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులెవరో తేలిపోయింది. బుధవారం నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగింపుతో ప్రధాన పార్టీలతో పాటు ఇండిపెండెంట్ అభ్యర్థుల లెక్క తేలింది. గ్రేటర్‌లో మొత్తం 102 మంది నామినేషన్లను ఉపసంహరించుకోగా, 571 మంది బరిలో నిలిచారు. ఇందులో హైదరాబాద్ జిల్లాలో 312 మంది, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో 126 మంది, జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న రంగారెడ్డి నియోజకవర్గాల్లో 133 మంది ఎన్నికల బరిలో నిలిచారు.

*-సిటీబ్యూరో, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ)*

- అత్యధికంగా హైదరాబాద్ జిల్లాలో 312 మంది అభ్యర్థులు
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 126 మంది..
- జీహెచ్ఎంసీ పరిధిలోని రంగారెడ్డి నియోజకవర్గాల్లో 133 మంది..
- 102 మంది నామినేషన్ల ఉపసంహరణ

మేడ్చల్ జిల్లాలో..

| నియోజకవర్గం | నామినేషన్ వేసిన అభ్యర్థులు | ఉపసంహరించుకున్న అభ్యర్థులు | బరిలో నిలిచిన అభ్యర్థులు |
|---|---|---|---|
| మేడ్చల్ | 67 | 45 | 22 |
| మల్కాజిగిరి | 41 | 08 | 33 |
| కుత్బుల్లాపూర్ | 22 | 07 | 15 |
| కూకట్‌పల్లి | 26 | 02 | 24 |
| ఉప్పల్ | 34 | 02 | 32 |
| **రంగారెడ్డి జిల్లాలో..** | | | |
| ఎల్బీ నగర్ | 57 | 09 | 48 |
| మహేశ్వరం | 32 | 05 | 27 |
| రాజేంద్రనగర్ | 26 | 01 | 25 |
| శేరిలింగంపల్లి | 36 | 03 | 33 |

హైదరాబాద్ జిల్లాలో..

| నియోజకవర్గం | నామినేషన్ వేసిన అభ్యర్థులు | ఉపసంహరించుకున్న అభ్యర్థులు | బరిలో నిలిచిన అభ్యర్థులు |
|---|---|---|---|
| ముషీరాబాద్ | 33 | 2 | 31 |
| మలక్‌పేట | 27 | 0 | 27 |
| అంబర్‌పేట | 20 | 0 | 20 |
| ఖైరతాబాద్ | 27 | 2 | 25 |
| జూబ్లీహిల్స్ | 20 | 1 | 19 |
| సనత్‌నగర్ | 18 | 2 | 16 |
| నాంపల్లి | 34 | 0 | 34 |
| కార్వాన్ | 21 | 3 | 18 |
| గోషామహల్ | 24 | 3 | 21 |
| చార్మినార్ | 14 | 0 | 14 |
| చాంద్రాయణగుట్ట | 17 | 3 | 14 |
| యాకత్‌పుర | 27 | 0 | 27 |
| బహదూర్‌పుర | 12 | 0 | 12 |
| సికింద్రాబాద్ | 27 | 3 | 24 |
| సికింద్రాబాద్-కంటోన్మెంట్ | 11 | 1 | 10 |
| | 332 | 20 | 312 |

# ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

## ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ


ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి, నవంబర్ 15 : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్‌రాంగూడలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం జోరుగా సాగింది. కారు గుర్తుకు ఓటేసి మరోసారి గెలిపించాలని కోరుతూ శేరిలింగంపల్లి అభ్యర్థి, ఎమ్మెల్యే గాంధీ ప్రచారం నిర్వహించారు. స్థానిక మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ బుధవారం నానక్‌రాంగూడ లోదబస్తీ, ఎస్సీబస్తీ, వీకర్‌సెక్షన్ కాలనీ, చాకలిబస్తీ ప్రాంతంలో తనకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వందలాది మంది నాయకులు, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ప్రచారం చేపట్టారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు స్థానికుల నుంచి మంచి ఆదరణ లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లిని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చెప్పారు.